www.quicktodaynews.com
# క్విక్ టుడే
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.
వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476
క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com

సంపుటి -1 సంచిక - 144 | మల్కాజిగిరి | సోమవారం 12 ఫిబ్రవరి 2024 | పేజీలు -8 వెల రూ.3.00

## యాదాద్రి కొండపైకి ఆటోల అనుమతి

**జెండా ఊపి ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



యాదాద్రి భువనగిరి, క్విక్ టుడే : యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కొండపైకి ఎట్టకేలకు ఆటోలకు అనుమతించారు. ఆదివారం జెండా ఊపి ఆటోలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. నియమ నిబంధనలతో ఆటోలను సజావుగా నడుపుకోవాలని ఈ సందర్భంగా ఆటో కార్మికులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకుని ఆటోను నడిపారు. దాదాపు రెండు సంవత్సరాల తర్వాత కొండపైకి ఆటోలను అనుమతించడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, డీసీపీ, దేవస్థాన అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ వల్లే నల్లగొండ జిల్లా.. సర్వ నాశనం

- ఏ ఎం ఆర్ పి ఎస్ ఎల్ బి సి నిధులు కేటాయించకుండా నల్లగొండ ఎండబెట్టిది ఆయనే..
- మొసలి కన్నీరు కారుస్తూ మళ్ళీ నల్లగొండకు కేసీఆర్ వస్తున్నాడు
- రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11 ( క్విక్ టుడే) : నల్లగొండ జిల్లాకు కెసిఆర్ చేసింది ఏమీ లేదని, నల్లగొండ జిల్లాను సర్వనాశనం చేశారని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. ఆదివారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బి ఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఎస్ ఎల్ బి సి కి నిధులు కేటాయించకుండా ఏఎమ్ఆర్పి ఆధునీకరించకుండా నల్లగొండ జిల్లా ఎండబెట్టి, మళ్లీ మొసలి కన్నీరు కారుస్తూ నల్లగొండకు రావడానికి సిగ్గుండాలని ఘాటుగా విమర్శించారు. అసెంబ్లీలో ఓట్ ఆర్ అకౌంట్ బడ్జెట్ నాలుగు నెలల కోసం ప్రవేశపెట్టామని, విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. గతంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వని రంగాలకు కూడా నిధులు కేటాయించామన్నారు. ఎస్ ఎల్బీసీ కుర్చీ వేసుకుని పూర్తి చేస్తానని కేసీఆర్ మాట తప్పాడని విమర్శించారు. కెసిఆర్ మాట తప్పడం పై నల్లగొండ పట్టణంలో,సభ నిర్వహించే రోజు వినూత్న నిరసన చేపడుతామన్నారు. కెసిఆర్ గతంలో ఎస్ఎల్బీసీ వద్ద కుర్చీ వేసుకుని ప్రాజెక్టును పూర్తి చేస్తానని ఉపన్యాసాలు పోలీసుల అనుమతితో, ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా వినిపిస్తామన్నారు. కెసిఆర్,హరీష్ రావు, తారక రామారావులకు మాట్లాడే అర్హత లేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు, ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని బడ్జెట్లో 13% అంటే 37 వేల కోట్ల రూపాయలు అప్పులకే పోతున్నాయని దుయ్యబట్టారు. లక్ష కోట్లు పెట్టి పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి కమిషన్లు దండుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం మేడిగడ్డ పై చర్చ వేదికలో అందరూ పాల్గొనాలని కోరారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, పాశం సంపత్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు రమేష్. తదితరులు ఉన్నారు.

## ఫిబ్రవరిలోనే.. భగభగ



హైదరాబాద్, క్విక్ టుడే : మార్చి నెల రానేలేదు... మాడు పగలగొట్టేస్తున్నాయి ఎండలు. ఫిబ్రవరి మొదటివారంలోనే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఓవైపు భానుడి భగభగలు.. మరోవైపు ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. బయట అడుగుపెడితే... కాళ్లు మాడిపోతున్నాయి. మాడు పగిలిపోతోంది. ఇవేం ఎండలురా బాబోయ్ అంటూ జనం అల్లాడిపోతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే... నడి వేసవిలో పరిస్థితి ఏంటని భయపడిపోతున్నారు. సాధారణంగా ఫిబ్రవరి నెలాఖరు నుంచి ఎండలు మెల్లమెల్లగా పెరుగుతూ వస్తాయి. ఏప్రిల్‌లో దంచికొడతాయి. కానీ... ఈఏడాది ఫిబ్రవరి మొదటి వారం నుంచి భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. బయటికి వెళ్తే.. తాట తీసేస్తున్నాడు. తెలంగాణ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాయి. ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లోనూ గరిష్ఠ ఉష్ణోగ్రత 38.4 డిగ్రీలు దాటేసింది. ఈ ఎండలకే తట్టుకోలేకపోతుంటే... వాతావరణ శాఖ... మాడుపగలగొట్టే మరో వార్త మోసుకొచ్చింది. మరో నాలుగు రోజులు ఇదే పరిస్థితి ఉంటుంది.. ఎండలు మరింత ముదురుతాయని వెదర్ రిపోర్ట్ చెప్తోంది. ఈ వార్త విని జనం మరింత బెంబేలెత్తుతున్నారు. ఈ ఎండలను ఎలా తట్టుకోవాలో అంటూ... తలలు పట్టుకుంటున్నారు. వేసవి మొదలే కాలేదు...

# నేడు నితీశ్ బలపరీక్ష



పాట్నా : బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఫిబ్రవరి 12వ తేదీన అసెంబ్లీలో విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. ప్రభుత్వ బలాన్ని నిరూపించుకోడంలో భాగంగా బడ్జెట్ సమావేశాల్లో ఈ తీర్మానం తీసుకురానున్నారు. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాల అజెండాని ప్రకటించింది సర్కార్. ఫిబ్రవరి సోమవారం ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం అవుతాయి. ఆ తరవాత ప్రభుత్వం అసెంబ్లీ స్పీకర్ అవాద్ బిహార్ చౌదరిని తొలగించేందుకు తీర్మానం ప్రవేశపెట్టనుంది. ఇప్పటికే ఆయనపై అవిశ్వాస తీర్మానం జారీ చేశారు. సివాన్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన చౌదరి...గత ప్రభుత్వం కూలిపోయినప్పటికీ ఇంకా రాజీనామా చేయలేదు. రాజీనామా లేఖని ఇచ్చేందుకూ ఆయన అంగీకరించలేదు. రాజ్యాంగ ప్రకారం పదవీకాలం ఎన్ని రోజులుంటే అన్ని రోజులు అదే పదవిలో కొనసాగుతానని స్పష్టం చేశారు. దీనిపై స్పష్టమైన నిర్ణయం తీసుకోనుంది ప్రభుత్వం. చౌదరిని తొలగించేందుకు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తరవాత తమ బలాన్ని నిరూపించుకోనున్నారు నితీశ్ కుమార్. ప్రభుత్వం ఈ తీర్మానం ప్రవేశపెట్టే సమయానికి ఆయన స్పీకర్ కుర్చీలో కూర్చోరని చాలా గట్టిగా చెబుతున్నారు నేతలు. బిహార్‌లో 243 నియోజకవర్గాలుండగా... ప్రభుత్వానికి 128 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. , కాంగ్రెస్, వామపక్ష పార్టీలకు 114 మంది ఎమ్మెల్యేలున్నారు. ఇందులో లోనే అత్యధికంగా 79 మంది ఎమ్మెల్యేల మద్దతుంది. ఈ పార్టీలు ఏ ఒక్క ఎమ్మెల్యేనీ పోగొట్టుకోకుండా జాగ్రత్తగా కాపాడుకుంటున్నాయి. అటు ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. కేంద్రహోం మంత్రి అమిత్‌షా బిహార్ నేతలతో సంప్రందింపులు జరుపుతున్నారు. కాంగ్రెస్ తమ ఎమ్మెల్యేలను హైదరాబాద్ శివార్లలోని రిసార్‌లకు తరలించింది. 9వ సారి బిహార్ ముఖ్యమంత్రిగా జనవరి 28వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. మహాఘట్‌బంధన్ నుంచి బయటకు వచ్చిన నితీశ్...బీజేపీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అంతకు ముందు గవర్నర్‌కి తన రాజీనామా లేఖ సమర్పించారు. ఆ తరవాత బీజేపీ మద్దతునిస్తూ ప్రకటించిన లేఖని ఆయనకు అందించారు. ఈ రెండు లేఖలనీ గవర్నర్ ఆమోదించడం వల్ల ప్రభుత్వ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. నితీశ్ కుమార్‌తో పాటు సామ్రాట్ చౌదరి డిప్యుటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. మరో బీజేపీ నేత విజయ్ సిన్హా కూడా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. జేడీయూ తరపున బిజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రవణ్ కుమార్ మంత్రులుగా బాధ్యతలు తీసుకున్నారు. మొత్తం 8 మందిని మంత్రులుగా గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. మహాఘట్‌బంధన్‌లో చాలా సమస్యలున్నాయని, మునుపటి బలం ఆ కూటమిలో కనిపించడం లేదని రాజీనామా తరవాత తేల్చి చెప్పారు నితీశ్ కుమార్. అందుకే బయటకు రావాల్సి వచ్చిందని వెల్లడించారు. అటు .... కూటమిపైనా విమర్శలు చేశారు. కూటమి ఏర్పాటైందనే తప్ప ఎవరూ ఏమీ చేయడం లేదని మండి పడ్డారు. మాట్లాడుకోడమూ మానేశామని తెలిపారు. ఈ కారణాల వల్లే కూటమి నుంచి బయటకు వచ్చినట్టు స్పష్టం చేశారు.



### కాళేశ్వరం ప్రాజెక్ సందర్శనకు
## కేసీఆర్‌కు ఆహ్వానం!

హైదరాబాద్, క్విక్ టుడే : తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుపై రచ్చ కొనసాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక..కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శన, అక్కడి పరిస్థితులపై శ్వేతపత్రం విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు ఫిల్లర్ కుంగిపోవటం, ఇతర విమర్శల నేపథ్యంలో ఎమ్మెల్యేలంతా కలిసి కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది.అసెంబ్లీ సమావేశాలను ఒకరోజు ముందుగానే ముగించాలని నిర్ణయించింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ నెల 13 వ తేదీ వరకూ తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరగాల్సి ఉంది. అయితే ఈనెల 12వ తేదీ వరకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని భావిస్తోంది. 13న కాళేశ్వరం సందర్శనకు ఎమ్మెల్యేలను తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సందర్శనకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేసీఆర్‌ను ఈ బాధ్యతను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అప్పగించినట్లు సమాచారం. మరోవైపు ఈనెల 13న నల్లగొండలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసింది. ఆ సభకు మాజీ సీఎం కేసీఆర్ వెళ్తున్నారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు కేసీఆర్ వెళ్తారా..? ప్రభుత్వ నుంచి వచ్చే ఆహ్వానాన్ని స్వీకరిస్తారా? అనేది తెలియాల్సి ఉంది.

## యాదాద్రి ఆలయ పనులపై జ్యుడిషియల్ విచారణ చేపడుతాం

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



యాదాద్రి, క్విక్ టుడే : యాదాద్రి ఆలయ నిర్మాణ పనులపై జ్యూడిషియల్ విచారణకు ప్రభుత్వాన్ని కోరుతాం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన బీర్ల ఐలయ్య ఆలయ అభివృద్ధి పేరుతో గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ నాయకులు దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. యాదాద్రి ఆలయ నిర్మాణ పనుల్లో ఈఎన్సీ గణపతి రెడ్డి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. మాజీ స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత,కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కమీషన్లు దండుకున్నారని ఆరోపించారు.

# కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**పార్టీ ఆదేశిస్తే నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తా**

**గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ చైర్మన్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11(క్విక్ టుడే) : ఈనెల 13న నల్లగొండలో నిర్వహించే కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి కోరారు. ఆదివారం నల్లగొండలోని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్ లో జరిగిన మీటింగ్‌లలో కృష్ణా ప్రాజెక్టులను కాంగ్రెస్ పార్టీ అప్పనంగా కేంద్రానికి అప్పజెప్పారని అన్నారు. కృష్ణా నది మన జిల్లాకు వరప్రదాయిని అని,6లక్షల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. ఆయువు పట్టు మనకు కృష్ణా నది.. అలాంటి కృష్ణా జలాలను కాంగ్రెస్ పార్టీ కేంద్రానికి అప్పజెప్పారని విమర్శించారు . దీనిపై టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇప్పుడే పోరాటం ప్రారంభించారని, నల్గొండ సభతోనే పోరాటం మొదలవుతుందన్నారు. కె ఆర్ ఎం బి కి కృష్ణా ప్రాజెక్టులు పోతే తాగు నీటికి కూడా కటకట ఏర్పడుతుందన్నారు. మన అధీనంలో ఉంటే ఎప్పుడంటే అప్పుడు నీటిని విడుదల చేసుకున్నాం అన్నారు. ఇక నుంచి ఈ వెసులుబాటు ఉండదు అని, విద్యుత్ ఉత్పత్తి కి కూడా ఆటంకం ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర హక్కులను కేంద్రానికి అప్పజెప్పడం దుర్మార్గపు చర్యఅని, చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకే అవాస్తవాలు కాంగ్రెస్ వాళ్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. పదేళ్లు ఎంత ఒత్తిడి చేసిన కేసీఆర్ కేంద్రానికి తలొగ్గలేదని గుర్తు చేశారు. పార్టీ ఆదేశిస్తే నల్గొండ, భువనగిరి నియోజకవర్గాలలో ఎక్కడి నుంచైనా పోటీ చేస్తానని అన్నారు. పార్టీ నిర్ణయమే ఫైనల్, శిరోధార్యం అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం.. ప్రజల్లో ఉండటమే నాకు ఇష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలోకనగల్ జెడ్పిటిసి చిట్ల వెంకటేశం, అయితగాని స్వామి గౌడ్, శ్రీరామదాసు హరి కృష్ణ, నాగులవంచ వెంకటేశ్వర రావు, కంచరకుంట్ల గోపాల్ రెడ్డి, పజ్జూర్ సర్పంచ్ మొయిజ్, మాజీ జడ్పీటీసీ సంజీవ, చిలకరాజు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్విక్ టుడే
తెలుగు దినపత్రిక





# 18 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

## తెలంగాణలోనే అతిపెద్ద ఏకశిలా విగ్రహం ఏర్పాటు

### ప్రత్యేక పూజలు చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి


నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11 (క్విక్ టుడే) : తెలంగాణలోనే కనీవినీ ఎరుగని రీతిలో గర్భగుడి లో 18 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి అతిపెద్ద విగ్రహాన్ని నల్గొండ పట్టణం పాతబస్తీ హనుమాన్ నగర్ లో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టాపన చేశారు. కేంద్ర మంత్రి గంగవరం కిషన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఆదివారం చాలా శుభదినం అని 48 సంవత్సరాల హిందువుల పోరాటాల ఫలితంగా కేసులు, జైలు బరించి వాళ్ల త్యాగాల ఫలితంగా

ఈరోజు మనం 18 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టాపన చేసుకున్నామని కేంద్రమంత్రి అన్నారు. అయోధ్యలో బాల రాముని యొక్క ప్రాణ ప్రతిష్ట అయ్యి నెలరోజుల వ్యవధిలోనే మన నల్లగొండలో 18 అడుగుల అభయాంజనేయ స్వామి ఏకశిలా విగ్రహాన్ని ప్రతిష్ట చేసుకోవడం చాలా సంతోషమన్నారు. ఈ దేవాలయ నిర్మాణానికి అన్ని రకాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరి చందన, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విగ్రహ ప్రతిష్టలో పూజ లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ విగ్రహ దాతగా ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని, దేవాలయానికి అవసరమైతే ఇంకా నా సహకారాలు అందిస్తానని అన్నారు. విగ్రహ ప్రతిష్టాపన చేసుకున్నందుకు భక్తులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం సువర్చల సమేత అభయాంజనేయ స్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత అధ్యక్షులు వెనేపల్లి లక్ష్మణరావు, అధ్యక్షులు బైరగొని రాజయ్య, ఉపా అధ్యక్షులు వీరేల్లి చంద్రశేఖర్, ఇటికాల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి బండారు ప్రసాద్, గౌరవ సలహాదారులు కంది సూర్యనారాయణ, గార్లపాటి వెంకటయ్య, నన్నూరి రామ్ రెడ్డి, కోశాధికారి చింత హరిప్రసాద్, కార్యదర్శులు గుండెబోయిన వెంకటేశ్వర్లు బొడ్డుపల్లి సతీష్ సురిగిల్ల యాదగిరి, ఊటకూరి శ్రీనివాస్,కస్పరాజు.వెంకన్న, గుడెబోయిన. శేఖర్, గుండెబోయిన మల్లయ్య, కౌన్సిలర్ అభిమన్య శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.











## విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్తు

### అడిషనల్ కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్




నల్గొండజిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 11( క్విక్ టుడే) : విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ హేమంతా కేశవ్ పాటిల్ అన్నారు. ఆదివారం పట్టణంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎస్ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ 25వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. చదువుతోపాటు క్రీడలు సాంస్కృతి కార్యక్రమాలపై కూడా విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. గత 25 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను ఎస్ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ మంచి పౌరులుగా తీర్చిదిద్దని అన్నారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ బిక్షపతి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీనివాస్, నేచురల్ ఫార్మల్ అవార్డు గ్రహీత కర్ర శశికళ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ సత్య శ్రీ,డాక్టర్ పివిఎన్ మూర్తి, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

### సమ్మెకు సంబంధించిన గోడ పత్రిక విడుదల

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నందూరి కరుణ కుమారి

### సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ పిలుపు




మేడిపల్లి, క్విక్ టుడే : మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ చౌరస్తాలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నందూరి కరుణకుమారి, మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ పాల్గొని గోడపత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇరువురు మాట్లాడుతూ దేశంలో మోడీ వచ్చిన తర్వాత కార్మికులపై దాడులు మొదలు పెట్టాడని పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను 4 కోడ్ లుగా చేసి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడని దుయ్యబట్టారు. అదేవిధంగా రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి 700 మంది రైతుల చావుకు కారకుడు అయ్యాడని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటల పని విధానం గా మారుస్తూ జీవోలు తీసుకు వస్తున్నాడని పేర్కొన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని 18 డిమాండ్ల పైన ఈ సమ్మె జరుగుతుందన్నారు.

ఈ సమ్మెలో కార్మికులు, కర్షకులు, రైతులు, ప్రజలు అందరూ పాల్గొని. ఈ సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి కే ఎం యు మండల అధ్యక్షులు భూతం ఐలయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి అన్వర్, ఇందిరా నగర్ శాఖ కార్యదర్శి మాచర్ల కనకయ్య, సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి, జి. సోమరాజు, వి రామచందర్,వెంకటమ్మ, లక్ష్మి, మణెమ్మ, సుజాత, రమేష్, రజిత, ఎన్. ఆంజనేయులు, యాకూబ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కోల్ బెల్టు లో దొంగల

# హల్ చల్

## రెండు ఏటీఎంలను ధ్వంసం చేసిన దొంగలు

పెద్దపల్లి, క్విక్ టుడే : రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో దొంగలు హల్ చల్ చేశారు. పారిశ్రామిక ప్రాంతంలోని గౌతమి నగర్ ఎస్బిఐ ఎటిఎం ను గ్యాస్ కట్టర్ తో ధ్వంసం చేసి అందులో ఉన్న లక్షలాది రూపాయలు ఎత్తుకెళ్లారు. అలాగే గోదావరిఖని పట్టణ శివారు గంగానగర్ ఏటీఎం ను పగలగొట్టేందుకు ప్రయత్నం చేశారు. గౌతమీ నగర్ లో ఉన్న ఏటీఎంలో సుమారు 15 లక్షల వరకు డబ్బులు ఉన్నట్లు సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస రావు, పోలీసు అధికారులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా దొంగలు హల్ చల్ చేయడంతో పోలీసులు సవాల్ గా తీసుకొని దొంగల కోసం వేట ప్రారంభించారు. అయితే గౌతమి నగర్ లో ఉన్న ఏటీఎంలో ఉన్న సీసీ కెమెరా కు స్ప్రే చల్లి గ్యాస్ కట్టర్ తో మిషన్ ను కట్ చేసి చాకచక్యంగా చోరికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ సంఘటన అర్ద రాత్రి ఒకటిన్నరకు జరిగినట్లు సీసీ కెమెరాలు రికార్డు అయిన దృశ్యాలను బట్టి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### సభకు అడ్డంకులు సృష్టించాలని చూస్తే

# తొక్కుకుంటూ వెళ్తాం

### మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలపై రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్

నల్లగొండ. ఫిబ్రవరి 11 (క్విక్ టుడే) : కెసిఆర్.. నల్లగొండకు రావాలంటే... ముక్కు నేలకు రాసి రావాలనే కోమటిరెడ్డి వ్యాఖ్యలు... ఆయన అవివేకానికి నిదర్శనమని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఈనెల 13న నల్లగొండలో నిర్వహించే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ గ్రౌండ్ ను ఆయన స్థానిక మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు ఏమిమాట్లాడతావో తెలియని నీకు.. శ్రీశైలం సొరంగ మార్గానికి అనువుగాని టెక్నాలజీ ఉపయోగించి, సంవత్సరాల తరబడి పని జరిగే విధంగా ఒప్పందం చేసుకుంది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే చేయక, ఇప్పుడు తప్పు కేసీఆర్ మీదకు నెట్టివేయడమేమిటని విమర్శించారు. ఇక నీ మాయ మాటలు నమ్మి ఓట్లేసిన జనం నిన్ను ఛీదరించుకొనే రోజు దగ్గరలోనే ఉన్నదని., అవగాహన లేకుండా ప్రధాని మోదీకి కృష్ణా ప్రాజెక్టులను అప్పజెప్పారని... ఇందువల్ల కృష్ణా బేసిన్ లోని తెలంగాణ రైతులు తీవ్రంగా నష్ట పోతారని.. ఈ విషయమై రైతులను జాగృత పరచడానికి నల్లగొండ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నిస్తే తొక్కుకుంటూ వెళ్తామన్నారు. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ 20 ఏండ్లు ఎమ్మెల్యేగా నల్లగొండ ను అభివృద్ధి చేయలేకపోయిన నీవు ఏ ముఖం పెట్టుకొని కెసిఆర్ ను విమర్శిస్తున్నావని విమర్శించారు. నీవు చేయలేని అభివృద్ధి పనులను స్వల్ప వ్యవధిలోనే, తాను చేసి చూపించానని, మెడికల్ కాలేజ్, ఐటీ టవర్, నాగార్జున కళాశాల పునర్నిర్మాణం, విశాలమైన రోడ్లు, ఇలా రూ.1300 కోట్లు వెచ్చించి అభివృద్ధి చేస్తానని, ఇకనైనా మాయమాటలు మోసపు చేతలు మానుకుని నల్లగొండ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కోరారు. బహిరంగ సభ గ్రౌండ్ ను పరిశీలించిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు సింగం



రామ్మోహన్ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సంధినేని జనార్దన్ రావు, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గుండాల క్విక్ టుడే : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాల లోని ఎలిపేద్ది రాంరేడ్డి స్మారక కళనిలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. పాఠశాల లో అందరితో కలిసి ఆడిన ఆటలు చిలిపి చేష్టలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రం ఘనంగా నిర్వహించారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులు క్రిష్ణమచారి, శ్రవన్ కూమర్, నరేందర్, సోమయ్య, రమేష్,సార్లను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బండారి మదు,అన్నేపర్తి అంజనేయులు,అన్నేపర్తి రాజు,పిట్టల నరేష్, శ్రీదర్, కూనగళ్ళ గణేష్, మదుసూదన్ రేడ్డి,స్వేత, భవాని, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల వార్ రూమ్ కమిటీ

## వైస్ చైర్మన్‌గా చామల కిరణ్ కుమార్ రెడ్డి

నల్లగొండ. ఫిబ్రవరి 11 (క్విక్ టుడే) : కెసిఆర్.. నల్లగొండకు రావాలంటే... ముక్కు నేలకు రాసి రావాలనే కోమటిరెడ్డి వ్యాఖ్యలు... ఆయన అవివేకానికి నిదర్శనమని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఈనెల 13న నల్లగొండలో నిర్వహించే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ గ్రౌండ్ ను ఆయన స్థానిక మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు ఏమిమాట్లాడతావో తెలియని నీకు.. శ్రీశైలం సొరంగ మార్గానికి అనువుగాని టెక్నాలజీ ఉపయోగించి, సంవత్సరాల తరబడి పని జరిగే విధంగా ఒప్పందం చేసుకుంది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే చేయక, ఇప్పుడు తప్పు కేసీఆర్ మీదకు నెట్టివేయడమేమిటని విమర్శించారు. ఇక నీ మాయ మాటలు నమ్మి ఓట్లేసిన జనం నిన్ను ఛీదరించుకొనే రోజు దగ్గరలోనే ఉన్నదని., అవగాహన లేకుండా ప్రధాని మోదీకి కృష్ణా ప్రాజెక్టులను అప్పజెప్పారని...



ఇందువల్ల కృష్ణా బేసిన్ లోని తెలంగాణ రైతులు తీవ్రంగా నష్ట పోతారని.. ఈ విషయమై రైతులను జాగృత పరచడానికి నల్లగొండ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నిస్తే తొక్కుకుంటూ వెళ్తామన్నారు. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ 20 ఏండ్లు ఎమ్మెల్యేగా నల్లగొండ ను అభివృద్ధి చేయలేకపోయిన నీవు ఏ ముఖం పెట్టుకొని కెసిఆర్ ను విమర్శిస్తున్నావని విమర్శించారు. నీవు చేయలేని అభివృద్ధి పనులను స్వల్ప వ్యవధిలోనే, తాను చేసి చూపించానని, మెడికల్ కాలేజ్, ఐటీ టవర్, నాగార్జున కళాశాల పునర్నిర్మాణం, విశాలమైన రోడ్లు, ఇలా రూ.1300 కోట్లు వెచ్చించి అభివృద్ధి చేస్తానని, ఇకనైనా మాయమాటలు మోసపు చేతలు మానుకుని నల్లగొండ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కోరారు. బహిరంగ సభ గ్రౌండ్ ను పరిశీలించిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సంధినేని జనార్దన్ రావు, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.

# 16న భవన నిర్మాణ కార్మికుల పని బంద్

## భాస్కర్ టాకీస్ అడ్డాలో కరపత్రాల పంపిణీ



నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 11, (క్విక్ టుడే) : కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి 16న భవన నిర్మాణ కార్మికుల పనిబందు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డి ఈ ఓ ఆఫీసు దగ్గర గల భవన నిర్మాణ కార్మికుల భాస్కర్ టాకీస్ అడ్డాలో కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక హక్కులను హరించి వేస్తుందని ఆరోపించారు. 1996 సంక్షేమ చట్టాన్ని రద్దుచేసి రాష్ట్రాలకు పూర్తి అధికారాలు ఇచ్చి వెల్ఫేర్ బోర్డు ల ద్వారా వసూలైన సెస్ లను వారి ఇష్టం వచ్చిన విధంగా బెనిఫిట్ ఇచ్చేలా వివిధ రకాల పేర్లు పెట్టుకునేలా అవకాశం కల్పించారు. దీనిద్వారా బోర్డులో ఉన్న నిధులు పక్కదారి పట్టి ఇతర పథకాలకు అక్రమంగా నిధులు మళ్లించడం ద్వారా నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు విదేశీ కంపెనీలకు అనుకూల నిర్ణయాలతో వారి పరిశ్రమల్లో తయారయ్యే సిమెంటు, ఐరన్ ,పెయింట్, పి వి సి, హార్డ్వేర్, సిరామిక్, మార్బుల్, గ్రానైట్ తదితర నిర్మాణంలో వాడే ముడి సరుకుల ధరలు అదుపు లేకుండా పెరగడం వలన సామాన్యులు ఇంటి నిర్మాణాలు తగ్గిపోయి కార్మికులకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. వెల్ఫేర్ బోర్డు నిధులను తమ ఇష్టానుసారంగా దుర్వినియోగపరుస్తున్నారని కార్మిక సంఘాలతో అడ్వైజరీ కమిటీని నియమించకుండా తమ తాబేదారులు, అధికారులను నియమించుకొని సెస్ ద్వారా వచ్చిన నిధులను సొంత ఖర్చులకు వాడుకుంటున్నారని అన్నారు. 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం, 1996 భవన, ఇతర నిర్మాణ కార్మికుల సమగ్ర కేంద్ర చట్టాలను రక్షించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ సిఐటియు అధ్యక్షులు సలివోజు సైదాచారి, ఐఎన్టీయూసీ అధ్యక్షులు సోలిపురం శంబిరెడ్డి, ఏఐటీయూసీ అధ్యక్షులు గుండె రవి, బి ఆర్ టి యు అధ్యక్షులు ఎనమల్ల వెంకన్న మాట్లాడుతూ గత మంత్రి అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను కార్మికులకు వెంటనే ఇవ్వాలని ,పెండింగ్లో ఉన్న నష్టపరిహారాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖలో బ్రోకర్ల వ్యవస్థ నిరుమూలించి అర్హులైన కార్మికులకే నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సంక్షేమ బోర్డు ద్వారా ప్రమాద మరణానికి ప్రస్తుతమిస్తున్న ఆరు లక్షలను 10 లక్షల రూపాయలకు, సహజ మరణానికి ఇస్తున్న లక్ష రూపాయలను ఐదు లక్షలకు, దహన సంస్కారాల ఖర్చు, ప్రసూతి ,వివాహ కానుకలను 30,000 నుండి ఒక లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్, స్కాలర్షిప్లు అడ్డాలలో మౌలిక సదుపాయాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16 దేశవ్యాప్త కార్మిక సమ్మె భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా పెద్ద గడియారం సెంటర్లో కార్మిక సంఘాల బహిరంగ సభకు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో తాపీ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు సాగర్ల మల్లయ్య ,సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎన్టియుసి , బిఆర్టియు సంఘాల నాయకులు రేవెల్లి యాదయ్య, పోతపాక సహదేవులు, ఉంగరాల సైదులు, దాసరి నరసింహ, సలివోజు విష్ణుమూర్తి, గోపగోని నరసింహ, కమ్మంపాటి జానయ్య, బొజ్జ నాగరాజు, ఉడుత వెంకన్న యాదవ్, సుశీల ,వెంకటమ్మ, యాదమ్మ ,అండాలు ,అలివేలు, తదితరులు పాల్గొన్నారు.



### సూర్యాపేట గురుకులంలో విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన వారిని

# కఠినంగా శిక్షించాలి

### కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున



నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11 (క్విక్ టుడే) : సూర్యాపేట రూరల్ మండలం ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దగ్గుపాటి వైష్ణవి హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కళాశాల ప్రాంగణంలో జరిగిన ఫేర్ వెల్ పార్టీలో ఉత్సాహంగా పాల్గొన్న వైష్ణవి, పార్టీ విశేషాలను వీడియో కాల్ ద్వారా తల్లితో సంతోషంగా చెప్పింది. ఏం జరిగిందో ఏమో కానీ రాత్రి 9:30 గంటల ప్రాంతంలో విద్యార్థులంతా బయట కూర్చుని కూల్ డ్రింక్ తాగుతున్న సమయంలో రూముకు వెళ్ళిన వైష్ణవి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. వైష్ణవి ఆరోగ్యం బాగాలేదని ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని కాలేజ్ సిబ్బంది సమాచారం ఇవ్వడంతో సూర్యాపేట పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉండే వైష్ణవి తల్లిదండ్రులు వచ్చేలోపే కళాశాల సిబ్బంది వెళ్లిపోయారని, తమ కూతురు మరణం పై అనుమానాలు ఉన్నాయని, తమ కూతురుని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని వైష్ణవి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి ఇటీవల కాలంలో సంక్షేమ హాస్టల్లో ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయన్నారు. స్థానికంగా హాస్టల్ వార్డెన్లు ఉండకపోవడం నిర్వహణ లోపం వలన ఈ ఘటన జరుగుతున్నట్లు తెలుస్తున్నదని అన్నారు. భువనగిరి బాలికల వసతి గృహంలో జరిగిన ఆత్మహత్యలపై ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం శోచనీయమన్నారు. సూర్యాపేట రూరల్ మండలం ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో విద్యార్థిని దగ్గుపాటి వైష్ణవి ఆత్మహత్యపై మాజీ మంత్రి సూర్యాపేట స్థానిక శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి

# ఉద్యోగుల గుండెల్లో రైళ్లు

హైదరాబాద్, క్విక్ టుడే : ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శివబాలకృష్ణ అరెస్ తో రెవెన్యూ ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. పెద్దచేప వలకు చిక్కడంతో చిన్న చేపలు ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. తమ పేర్లు ఎక్కడ భయటకు వస్తాయేమోనని భయపడి చస్తున్నారు. కొన్ని రోజులు హెచ్ఎండీఏ కార్యాలయంలో లంచం పేరు చేబితే అధికారులు ఉలిక్కిపడుతున్నారు. ఏమైనా పనులు ఉంటే ఈ వ్యవహారం మొత్తం సద్దుమణిగిన తర్వాత చూద్దామంటూ దాటేవేస్తున్నారు హెచ్ఎండీఏ కార్యాలయంలో ఏ పని జరిగినా...ఏ ఫైల్ ముందుకు కదలాలన్నా చేయి తడపాల్సిందే. ఈ విషయం ఆ కార్యాలయానికి ఒక్కసారైనా వెళ్లొచ్చిన ప్రతి ఒక్కరికీ అనుభవమే. ఇక్కడ సమాన పనికి సమాన వేతనం ఇస్తారో లేదో తెలియదు కానీ...అవినీతి సొమ్ములో మాత్రం వాటాల పంపకం సమానంగా ఉంటుంది. ఫ్యూన్ దగ్గర నుంచి...డైరెక్టర్ వరకు ఎవరికి చెల్లించాల్సింది వారికి ముట్టజెప్పాల్సిందే. లేకపోతే నీ ఫైల్ అక్కడే ఆగిపోతుంది. ఏసీబీ అధికారుల గాలానికి ఏకంగా హెచ్ఎండీఏ డైరెక్టర్ శివబాలకృష్ణ దొరకడంతో....దిగువస్థాయి సిబ్బంది గజగజ వణికిపోతున్నారు. ఎందుకంటే హెచ్ఎండీఏ కార్యాలయంలో ఒక ఫైల్ మూవ్ అవ్వాలంటే డైరెక్టర్ ఒక్కరే సంతకం పెడితే సరిపోదు. ఖచ్చితంగా దిగువస్థాయి సిబ్బంది పాత్ర ఉండాల్సిందే. అధికారిక లెక్కల ప్రకారమే శివబాలకృష్ణ అక్రమ ఆస్తుల విలువ రూ.250 కోట్లు దాటిపోవడంతో....ఇప్పుడు దిగువస్థాయి సిబ్బంది పాత్రపైనా ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. కార్యాలయంలో ఆయనకు సన్నిహితంగా మెలిగిన వారు, బినామీలు దాడుల భయంతో దినదిన గండంగా గడుపుతున్నారు. ఎప్పుడు ఏసీబీ అధికారుల నుంచి పిలుపు వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు.